మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 357 శుక్రవారం 16 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....



3లో..



గౌ.శ్రీ. TG వెంకటేష్ గారికి

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ. నగరూరు రాఘవేంద్ర., BJP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ - కర్నూలు

## ఈ ప్రాంతాలకు భారీ రెయిన్ అలెర్ట్



మన గళం, అమరావతి : నైరుతి రుతుపవనాలు ఈరోజు ఆగ్నేయ అరేబి యా సముద్రం, మాల్దీవులు కొమోరిన్ ప్రాం తం, దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రంలోకి మరింత విస్తరించాయి. రుతుపవనాల ఉత్తర పరిమితి పయనం 5ళీ ఉత్తర అక్షాంశం, 70ళీతూర్పురేఖాంశం, 6ళీఉత్తర అక్షాంశం, 0ళీతూర్పు రేఖాంశం, 7ళీఉత్తర అక్షాంశం, 85ళీతూ ర్పురేఖాం శం,8 ళీఉత్తర అక్షాంశం, 87ళీతూర్పురేఖాంశం, 10ళీ ఉత్తర అక్షాంశం, 90ళీ తూర్పురేఖాంశం, లాంగ్ ఐలాండ్, 15ళీఉ త్తర అక్షాంశం, 95ళీతూర్పు రేఖాంశం. 17ళీఉత్తర అక్షాంశం, 97ళీతూర్పురేఖాంశం వరకు కొనసాగు తున్నది. రాబోయే 3-4 రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీ వులు కొమోరిన్ ప్రాంతంబీ దక్షిణ బంగాళా ఖాతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు.. మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో నైరు తి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.



## పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

మన గళం డెస్క్ : పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. ఆయన సియాల్‌కోట్‌లోని ఒక సైనిక స్థావరాన్ని సందర్శిం

2లో..

## ఉగ్రవాదం అంతమయ్యే వరకు సింధూ ఒప్పందం నిలిపివేత



మన గళం, న్యూఢిల్లీ : సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఆ దేశంతో చర్చలు

2లో..

## డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు

- ☐ విజయవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని పురందేశ్వరి నిర్ణయం
- ☐ తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలకు పురందేశ్వరి ఆహ్వానం
- ☐ డిప్యూటీ సీఎం పవన్‌కు ఫోన్ ద్వారా ర్యాలీలో పాల్గొనాలని పిలుపు



మన గళం, అమరావతి : ఆపరేషన్ సిందూర్, భారత జవాన్లకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా బీజేపీ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విజయవాడలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయించారు. రేపు (శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు.

2లో..

## మహిళల్లో అహల్య భాయి ధైర్యాన్ని నింపారు



మన గళం, విజయవాడ : ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హోల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే దృష్టి పెట్టారని అన్నారు. ఇవాళ(గురువారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటుకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,



## అత్యాచార బాధితురాలికి కోర్టులో ప్రపోజ్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అత్యాచారం కేసులో దోషికి విధించిన శిక్షను సుప్రీంకోర్టు గురువారం సస్పెండ్ చేసింది. దీనికి కారణం.. నిందితుడు, బాధితురాలు ఒకరినొకరు వివాహం చేసుకోవాలనే కోరికను వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు బీవీ నాగరత్న, సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం దంపతులను కోర్టు గదిలో ఒకరికొకరు పూలు ఇచ్చిపుచ్చుకోవాలని కోరింది. "మేం

2లో..




## హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు

మన గళం, హైదరాబాద్ : ముంబైకి చెందిన వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) పరిధిలో వెలుగుచూసిన భారీ కుంభకోణంపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది.

2లో..

## అనవసరంగా గొడవలు పెట్టుకోను



మన గళం, అమరావతి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులకు గురిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు తరచూ 'రెడ్ బుక్' గురించి

2లో..

## పెద్దిరెడ్డి కుటుంబంపై కేసు నమోదు



మన గళం, చిత్తూరు జిల్లాలో అటవీ భూములను అక్రమించారన్న అభియోగాలపై మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులపై అటవీ శాఖ కేసు నమోదు చేసింది. ఒకవైపు తిరుపతిలో బుగ్గ మఠం ఆక్రమణలపై నోటీసులు, మరోవైపు పులిచెర్ల మండలంలో అటవీ శాఖ భూములను ఆక్రమించారన్న అభియోగాలతో కేసులు నమోదు కావడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో

2లో..

## తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుంది



మన గళం, న్యూఢిల్లీ : బిల్లుల క్లియరెన్స్ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. దాన్ని ప్రశ్నిస్తూ ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము .. సుప్రీంకోర్టును ప్రశ్నించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద ఆమె సుప్రీంను వివరణ కోరారు. సుప్రీంను వివరణ కోరిన అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిం చారు. ఆ రిఫరెన్స్‌ను ఖండిస్తున్నట్లు ఆయన

2లో..

## పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

చడమే ఇందుకు కారణం. భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆయన అనుకరించారంటూ నెటిజన్లు మీమ్స్, వ్యంగ్యాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. ఈ పరిణామం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం పంజాబ్‌లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి సైనికులతో ముచ్చటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు. దీనికి మరుసటి రోజే, బుధవారం, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించారు. భారత దాడుల్లో దెబ్బతిన్నట్లు చెబుతున్న సైనిక స్థావరాన్ని ఆయన పరిశీలించి, అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ రెండు పర్యటనల మధ్య సారూప్యతను గమనించిన నెటిజన్లు షెహబాజ్ షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. మోదీ చర్యలను షెహబాజ్ అనుకరించారంటూ సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. "భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది" అని కొందరు ఎద్దేవా చేయగా, "ఓటమిని కూడా వేడుకగా జరుపుకుంటారా?" అంటూ మరికొందరు విమర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలోనూ పాకిస్థాన్, భారత్ తీసుకున్న పలు నిర్ణయాలను అనుకరించిన సందర్భాలున్నాయని నెటిజన్లు గుర్తుచేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయులకు వీసాల రద్దు, ఆ దేశ హైకమిషన్ కార్యాలయంలో దౌత్య సిబ్బంది తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత వంటి చర్యలను ప్రకటించింది. దీని తర్వాత కొద్ది రోజులకే పాకిస్థాన్ కూడా దాదాపు అవే తరహా నిర్ణయాలను ప్రకటించింది. వాఘా సరిహద్దును మూసివేయడం, భారత దౌత్య సిబ్బందిని తగ్గించడం, భారతీయులకు వీసాలు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంది. అప్పుడు కూడా పాకిస్థాన్‌పై ఇలాగే విమర్శలు వెల్లువెత్తాయి.

## ఉగ్రవాదం అంతమయ్యే వరకు సింధూ ఒప్పందం నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

జరుపుతామని అన్నారు. కాల్పుల విరమణ నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతను భారత్ పునఃపరిశీలించాలని పాకిస్థాన్ కోరింది. పాక్ జలవనరుల మంత్రిత్వ శాఖ ఈ మేరకు భారత విదేశాంగ శాఖకు లేఖ రాసింది. కాగా, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ వినతిపై ఆయన స్పందించారు. 'సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేశాం. విశ్వసనీయంగా, తిరిగి మార్చలేని విధంగా సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఆపే వరకు ఈ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుంది' అని తెలిపారు. మరోవైపు పాకిస్థాన్‌తో చర్చించాల్సిన ఏకైక అంశం కశ్మీర్‌పైనే అని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. 'పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయాలి. ఆ చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

## అత్యాచార బాధితురాలికి కోర్టులో ప్రపోజ్




భోజన సమయంలో వారిద్దరినీ కలిశాం" అని న్యాయమూర్తులు వారిద్దరు పూలు ఇచ్చిపుచ్చుకునే ముందు చెప్పారు. ఇద్దరూ ఒకరినొకరు వివాహం చేసుకోవాలనే కోరికను వ్యక్తం చేయడంతో నిందితుడికి శిక్షను సస్పెండ్ చేస్తూ వారు (అత్యాచార నిందితుడు, బాధితురాలి) ఒకరినొకరు వివాహం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని సుప్రీంకోర్టు తెలిపింది. వివాహ వివరాలను తల్లిదండ్రులు నిర్ణయిస్తారని వెల్లడించింది. వివాహం వీలైనంత త్వరగా జరుగుతుందని మేం ఆశిస్తున్నామని కోర్టు పేర్కొంది. కాగా మే 6 నాటి ఆదేశాల మేరకు ఈ రోజు ఈ కోర్టు ముందు ఇరు వర్గాలు హాజరయ్యాయి.

– కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

అదే సమయంలో మరొక కేసులో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి కీలక ఆదేశం ఇచ్చింది. పిల్లలపై లైంగిక నేరాల కేసులను ప్రత్యేకంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికన ప్రత్యేక పోక్సో కోర్టులను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కేసులకు ప్రత్యేక కోర్టుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల విచారణ పూర్తి చేయడానికి నిర్దేశించిన కాలపరిమితిని పాటించడం లేదని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పిబి వరలేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.

## తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుంది

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుదోవ పట్టించినట్లు అవుతుందని సీఎం స్టాలిన్ వెల్లడించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే తమిళనాడు గవర్నర్ తమ రాష్ట్ర బిల్లులను ఆపినట్లు స్టాలిన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏజెండ్లు అయిన గవర్నర్ల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పరిచే ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు నాన్ బీజేపీ రాష్ట్రాలు ఒక్కటి కావాలని ఆయన కోరారు. రాష్ట్రపతి ముర్ము చేసిన రిఫరెన్స్‌కు సమాధానం ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ బిల్లుకు ఆమోదం ఆలస్యం అయితే, అప్పుడు ఆ బిల్లులకు ఓకే చెప్పినట్లేనా అని ఆమె సుప్రీంను ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో కూడిన లేఖను రాష్ట్రపతి పంపారు.

## డిప్యూటీ సీఎం పవన్‌ను తిరంగా ర్యాలీకి రావాలని పురందేశ్వరి పిలుపు

మొదటిపేజీ తరువాయి

విజయవాడలో ఇం దిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ జరగనుంది. ఈ క్రమంలో తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కూటమి నేతలను పురందేశ్వరి ఆహ్వానించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆమె ఫోన్ చేసి, ర్యాలీలో పాల్గొనాలని కోరారు. దీంతో పురందేశ్వరి పిలుపు మేరకు జనసేనాని ఈ ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇక, ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు కూడా పాల్గొంటారని పురందేశ్వరి వెల్లడించారు.

## మహిళల్లో అహల్య భాయి ధైర్యాన్ని నింపారు

మొదటిపేజీ తరువాయి

బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు.

మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హెూల్కర్ చట్టసవరణలు చేశారని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్థమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.



## హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు

మొదటిపేజీ తరువాయి

సుమారు రూ. 9.04 కోట్ల నగదుతో పాటు, రూ. 23.25 కోట్ల విలువ చేసే బంగారం, వజ్రాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ. 32 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ముంబైలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో ఈ అక్రమాలపై పలు కేసులు నమోదయ్యాయి. వీటి ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా 2009 సంవత్సరం నుంచి అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఈ కుంభకోణంలో సీతారాం,




అరుణ్ అనే వ్యక్తులు కీలక నిందితులుగా ఉన్నట్లు ఈడీ పేర్కొంది. కొందరు అవినీతి అధికారులతో వీరు కుమ్మక్కై, ప్రభుత్వ స్థలాల్లో కూడా చట్టవిరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, అమాయక ప్రజలకు విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగానే వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగపు డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. నిందితుల ఇళ్ల నుంచి పెద్ద ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

## అనవసరంగా గొడవలు పెట్టుకోను

మొదటిపేజీ తరువాయి

ప్రస్తావిస్తున్నారని గుర్తు చేస్తూ, తమ కార్యకర్తలను వేధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. "నేను ఎవరితోనూ అనవసరంగా గొడవలు పెట్టుకోను, కానీ మా జోలికి వస్తే మాత్రం సహించేది లేదు" అని లోకేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో భారీ కుంభకోణం జరిగిందని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జోన్ – 5 కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అపూర్వ విజయం సాధించిందని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కోటి సభ్యత్వాలు సాధించి రికార్డు సృష్టించిందని తెలిపారు. ఈ అద్భుత విజయం వెనుక కార్యకర్తల అవిశ్రాంత శ్రమ, అంకితభావం ఉన్నాయని కొనియాడారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్నికలకు నెల రోజుల ముందు అభ్యర్థిని ప్రకటించినా, కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించారని ప్రశంసించారు. పార్టీలో పాత, కొత్త తరం నాయకుల మధ్య సమన్వయం ఉండాలని, కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండి, 'తెలుగుదేశం' అనే ఒకే వర్గంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో మంగళగిరిలో తాను ఓటమిపాలైనా, నిరుత్సాహపడకుండా కసితో పనిచేసి చరిత్ర తిరగరాశానని గుర్తుచేశారు. కార్యకర్తలు అహంకారం విడనాడి, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధినేత నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని, ఏదైనా అన్యాయం జరిగితే తనను గానీ, పార్టీ పెద్దలను గానీ సంప్రదించాలని సూచించారు. సమస్యలపై అంతర్గతంగా చర్చించుకుని, బయటకు వచ్చాక "జై తెలుగుదేశం" అని నినదించాలని దిశానిర్దేశం చేశారు.

## పెద్దిరెడ్డి కుటుంబంపై కేసు నమోదు

పెద్దిరెడ్డి కుటుంబాన్ని కేసులు వెంటాడుతున్నాయన్న పరిస్థితి నెలకొంది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ చేసిన విచారణ నివేదిక పవన్ కళ్యాణ్ కు ఆదేశంతో ఈ మేరకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అటవీ భూములను ఆక్రమించిన పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులతో పాటు అటవీ చట్టాల ప్రకారం కేసులు బనాయించాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు.. అటవీ శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకు సహకరించిన అధికారులను గుర్తించి శాఖా పరమైన చర్యలు చేపట్టాలని కూడా పవన్ కళ్యాణ్ ఆదేశించారు.. దీంతో పలువురు అధికారుల్లో గుబులు రేపుతోంది. ఈ మేరకు అటవీ భూముల అన్యాక్రాంతంపై పెద్దిరెడ్డి తో పాటు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తోపాటు ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారక నాథరెడ్డి, ఇందిరమ్మలపై కేసు నమోదు చేసింది అటవీశాఖ. పులిచర్ల మండలం మంగళం పేట అటవీ భూముల ఆక్రమణపై ఈ మేరకు చర్యలు తీసుకుంది.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....

కర్నూలు, అదోని : ఆదోని మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పాదయాత్ర..... ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కార్యాలయం ముందు ధర్నా.... ఆదోని మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పాదయాత్ర అనంతరం ఈరోజు ఉదయం 11 గంటలకు ఎమ్మిగనూరు సర్కిల్ నుండి ర్యాలీగా వెళ్లి ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి .వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాలకు 8 - 10 -15 రోజులు అయినా తాగునీరు సరఫరా కావడం లేదని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం మాటలకే పరిమితమైనారు తప్ప త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉండడం లేదని విమర్శించారు. దశలవారీగా త్రాగునీటి సమస్యపై అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతోనే సిపిఎం పార్టీగా పాదయాత్ర నిర్వహించి ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నా కేవలం ఆరంభం మాత్రమే నని సమస్య పరిష్కారం కాకపోతే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే కాలం చెల్లిన పైపులైన్ ల స్థానంలో కొత్త పైప్ లైన్లు వేయాలని అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

నెమలికలు స్కీం నుండి బసరకోడు వరకు, కుప్పగల్ స్కీం నుండి పాండవ గల్లు వరకు, అదనపు పైప్ లైన్ వేయాలని, చిన్న హరివాణం స్కీం నుండి పెద్ద హరివాణం వరకు కొత్తగా పైప్ లైన్ వేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ పద్మజకు అందజేశారు. ఈ ఈ మాట్లాడుతూ మన మండలంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం వాటర్ గ్రిడ్డు మంజూర అయిందని నిన్ననే జీవో కూడా వచ్చినట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు త్రాగునీరు పుష్కలంగా






అందుతాయని తెలిపారు. ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే. రామాంజనేయులు, అయ్యప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఉచ్చి, మండల నాయకులు పాండురంగ, మునిస్వామి, హనుమంత రెడ్డి, అయ్యన్న, తిక్కప్ప, శాఖ కార్యదర్శులు అనీఫ్ బాషా, దస్తగిరి భాషా, రామాంజనేయులు, మరియు పార్టీ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ఈ నెల 17 కర్నూలు నగరానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను గురువారం జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పరిశీలించారు. రైతు బజార్ పరిసరాల ప్రాంతాలు, సభ మైదాన ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# క్యాంటీన్ వ్యవహారంపై స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్

మన గళం,కర్నూలు వైద్యం : కర్నూలు మెడికల్ కాలేజీలోని క్యాంటీన్ వ్యవహారము రోజురోజు చర్చనీయాంశం కావడంతో క్యాంటీన్ వ్యవహారంపై చర్చించేందుకు మెడికల్ కాలేజీలోని అన్ని విభాగాలు అధిపతి అధిపతులు ఫ్యాకల్టీ సిబ్బందితో శుక్రవారం కౌన్సిల్ హాలల్ యందు స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహిస్తున్నామని అందులో అందరి అభిప్రాయాలు తీసుకుని డి .యం.ఈ దృష్టికి నివేదిస్తామని పై అధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవంగా క్యాంటీన్ వ్యవహారం గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అంతర్గత వ్యవహారమని అయితే ఈ అంశము తరచూ వివాదంశంగా ఉండటం కరెక్ట్ కాదని, పోలీస్ శాఖ కూడా ఈ అంశంపై విచారణ జరిపించవలసిందిగా కోరడం జరిగిందని ఆమె తెలిపారు.

# టెన్త్ సి.బి.ఎస్.ఇ.లో... మెరిసిన...ఆణిముత్యం



మన గళం,కర్నూలు సిటి : టెన్త్ సిబిఎస్ఇ ఫలితాల్లో ఓ విద్యార్థిని ఆణిముత్యమై మెరిసింది. -శ్రీ చైతన్య కట్టమంచి కాంపౌండ్ విద్యర్థిని డి.లాస్య రెడ్డికి 500 మార్కులకు గాను 496 మార్కులు వచ్చాయి. ఈ నేపధ్యంలో దేశ వ్యాప్తంగా 3వ స్థానం, ఆంధ్ర రాష్ట్రంలో ప్రథమ స్తానాన్ని ఆ విద్యార్థిని సాధించింది. ఈ నేపధ్యంలో గురువారం కర్నూలు నగరంలోని గిప్సన్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ఏజిఎం సురేష్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థిని ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కేకు కోసి, పాఠశాల ఎదుట పెద్దఎత్తున బాణాసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనతోనే సమోన్నత ఫలితాలు సాధ్యపడ్డాయన్న పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు ఈ సందర్భంగా చెప్పారు. -ఉపాధ్యాయుల ప్రోత్సాహం,తల్లి,దండ్రుల సహాయ, సహకారాలతోనే..ఈ మార్కులు సాధించానని విద్యార్థిని డి.లాస్య రెడ్డి తెలిపారు. సివిల్స్ సర్వీస్ సాధించి, కలెక్టర్ అయి, దేశ సేవ చేస్తానన్నారు. ఇంతటి ప్రతిభావంతురాలైన విద్యార్థిని డి.లాస్య రెడ్డిని జిల్లా కలెక్టర్ ఎస్.రంజిత్ భాష శాలువా కప్పి,సత్కరించి, అభినందించారు. ఈ కార్యకమంలో ఆ విద్యా సంస్థ కర్నూలు కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్స్ కీర్తి, ప్రసన్న, తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాటల ద్వారా నాటికల ద్వారా దృశ్యాల ద్వారా ప్రజలను చైతన్యపరిచేది ప్రజానాట్యమండలి కళాకారులేనని తెలిపిన బి కృష్ణ

మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి శిక్షణ తరగతులు ఆదోనిలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో, కోడుమూరు నుండి ఏపీ ప్రజానాట్యమండలి గాయకులు బి కృష్ణ., మద్దూరు చిన్నరాముడులు పాల్గొన్నారు వారు పాల్గొని పాటలు, కళారూపాలు వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కళకళ కోసం కాదు, ప్రజల కోసమేనని సమాజంలో జరుగుతున్న చెడును, ప్రభుత్వాలు అవినీతి తీరును ,ఎప్పటికప్పుడు కళారూపాల ద్వారా ప్రజలకు పాటల ద్వారా నాటికల ద్వారా దృశ్యాల ద్వారా ప్రజలను చైతన్యపరిచేది ప్రజానాట్యమండలి కళాకారులేనని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ప్రతినిధులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# యువత ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమశివారెడ్డి**

మన గళం,కర్నూలు సిటి : జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బి.తాండ్రపాడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వృత్తి మార్గదర్శకత్వం పైన చర్చ మరియు డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి %ూ%.సోమశివారెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు శిక్షణ పూర్తి అయిన వెంటనే పారిశ్రామిక రంగం లో ఉపాధి పొందాలన్నారు. అప్పుడే చదువుకొన్న దానికి సార్ధకత ఉంటుందన్నారు. పట్టుదల క్రమశిక్షణతో ముందుకు వెళ్ళాలని ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు బ్యాంకులు స్వయం ఉపాధికి రుణాలు మంజూరు చేస్తాయన్నారు. సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, ప్రలోభాలకు గురికాకుండా చక్కటి నడవడికతో తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.తాండ్రపాడు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మాకర్, ఐటిఐ కళాశాల పర్యవేక్షకులు ఇందిరావతమ్మ, సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్ బాబు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి కే సత్యనారాయణ గుప్త బహిష్కరణ

**- నగర అధ్యక్షుడు షేక్ జిలాని భాష**

మన గళం,కర్నూలు పాతబస్తీ : కొత్తూరు సత్యనారాయణ గుప్త ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్టు కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష తెలియజేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిలాని భాష మాట్లాడుతూ తన సొంత పత్రికలో పార్టీకి వ్యతిరేకంగా,పార్టీ నాయకులకు వ్యతిరేకంగా రెండు రోజుల క్రితం డిసిసి ఆఫీస్ లోకి వెళ్లి డిసిసి అధ్యక్షులు కుర్చీని అనుమతి లేకుండా ఫోటో తీసుకొని తన సొంత పత్రికలో రాయడం జరిగిందన్నారు. దీన్ని పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి తీవ్రంగా పరిగణిస్తూ కే సత్యనారాయణ గుప్తను పార్టీ నుంచి బహిష్కరించ వలసిందిగా ఆదేశించారన్నారు. కావున పిసిసి అధ్యక్షురాలి ఆదేశాల మేరకు సత్యనారాయణ గుప్తను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇక నుండి సత్యనారాయణ గుప్తకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

# జాతీయ టైక్వాండో ఫైట్ శిక్షణ తీసుకున్న సతీష్ కుమార్




మన గళం,కర్నూలు స్పోర్ట్స్ : న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా నందు ఈనెల 12 నుండి 15వ తేదీ వరకు డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో జాతీయ స్థాయి తైక్వాండో ఫైట్ సెమినార్ నిర్వహించారు, కర్నూలు నగరానికి చెందిన శిక్షకుడు యస్. సతీష్ కుమార్ ఇందులో ప్రత్యేక శిక్షణ పొందారు, ఇరాన్ దేశం నుండి అబ్బాస్ షేకి శిక్షకుడిని టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఆహ్వానం మేరకు ఈ సెమినార్ కు హాజరయ్యారు, కర్నూలు నగరానికి చెందిన తెక్వండూ శిక్షకుడు యస్. సతీష్ కుమార్ టైక్వాండో ఫైట్ సెమినార్ లో పాల్గొని ప్రత్యేక మెలకువలను అభ్యసించారు. విజయనగరం డిఎస్ డిఓ. వెంకటేశ్వరరావు, ఇరాన్ కోచ్ అబ్బాస్ షేకి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, టైక్వాండో కోచ్ యస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా విద్యార్థులను జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించేందుకు తను ఈ సెమినార్ లో పాల్గొని మెలకువలను నేర్చుకోవడం, సెమినార్ లో పాల్గొనడం చాలా సంతోషంగా తెలియజేస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారూ, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. వేణుగోపాల్ గారు, అబ్దుల్ ,మజీద్ పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుడు నక్కి రామన్న వర్ధంతి

**– నక్కి రామన్న ఆశయాల సాధన కు కృషి చేయాలి**




మన గళం డోన్ ఉమ్మడి కర్నూలు జిల్లా కమ్యూనిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు పిలుపునిచ్చారు స్థానిక సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ నక్కి రామన్న 35 వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కె రామాంజనేయులు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ రామన్న మరణించి నేటికి 35 సంవత్సరాలు అయినప్పటికీ ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ తాలూకాలో పడమటి తాలూకాలో పడమటి గ్రామాలకు నిజమైన స్వాతంత్రం వచ్చింది మాత్రం 1975 సంవత్సరం తర్వాతనే అలాంటి గ్రామాలు బి రామదుర్గం ఎద్దు పెంట కటారు కొండ గ్రామాలు తరతరాలుగా కరుడుగట్టిన ఆనాటి ఫ్యూడల్ భూస్వామ్య పెత్తందారి తనంతో మగ్గిపోతూ ప్రజలు ఏమాత్రం స్వేచ్ఛ లేక గౌరవం లేక పెత్తందారుల కబంధహస్తాల్లో నలిగిపోతున్న కటారకొండ గ్రామంలో 1976 సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజల తిరుగుబాటుకు ఆ గ్రామ యువకులతో కలిసి నాయకత్వం వహించిన నక్కి రామన్న 1976లో ఆనాటి సిపిఐ జిల్లా కార్యదర్శి వై స్వామి రెడ్డి పత్తికొండ తాలూకా కార్యదర్శి చదువుల రామయ్య డోన్ తాలూకా కార్యదర్శి మిలటరీ నాగప్ప లకు గ్రామాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరించి ఆ గ్రామాల్లో ఎర్రజెండా ఎగరేసిన ఘనత నక్కి రామన్నదని అన్నారు 1981లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ఘనవిజయం సాధించారు డోన్ తాలూకాలో మొగ్గ లోనే ఉన్న కమ్యూనిస్టు పార్టీని అణిచి వేసేందుకు బి రామదుర్గం ఎద్దు పెంట క టారుకొండ గ్రామాల్లో పార్టీ నాయకులను పోలీసుల చేత అక్రమ కేసులు బనాయించడం భౌతికంగా హత్యలు చేయించడానికి ప్రయత్నించారు 1979లో మల్యాల రైల్వే స్టేషన్లో అక్రమ కేసు వాయిదాకు డోన్ కు పార్టీ కార్యకర్తలతో కలిసి కోసం వేచి ఉన్న నిరాయుదులుగా ఉన్న నక్కీ రామన్న పై బాంబులతో దాడి చేయడం జరిగిందన్నారు డోన్ తాలూకా పార్టీ కార్యదర్శిగా ఎన్నికై గ్రామాలను తిరిగి గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యం లేని అనేక గ్రామాలకు రోడ్ల నిర్మించడం త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం రేషన్ కార్డు లను ఇళ్ల స్థలాల లు పక్కా ఇల్లు పెన్షన్లు మంజూరు చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు విద్యాభివృద్ధి కోసం అప్పర్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలను గ్రామంలోని పెద్ద రైతుతో మాట్లాడి ఒప్పించి గ్రామ సమీపంలో స్థలం కేటాయించడం జరిగిందని ఉన్నారు శాశ్వత సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేశారని అన్నారు 1990 మే 15 న డోన్ పట్టణంలో పార్టీ కార్యాలయం సమీపంలో కిరాయి హంతకులచే హత్య గావించబడడం జరిగిందని తెలిపారు ఆయన మరణించి 35 సంవత్సరాలైనా ఆయన స్ఫూర్తితో ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ డోన్ మండల కార్యదర్శి బి నారాయణ ఏపీ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు నక్కీ బాలమ్మ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ పులి శేఖర్ మండల సహాయ కార్యదర్శి ఎస్ హుస్సేన్ పీరా, పట్టణ సహాయ కార్యదర్శి ఎన్ కె రామమోహన్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్ పార్టీ శాఖ కార్యదర్శులు, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రివిలేజ్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కోడుమూరు: విజయవాడలోని వెలగపూడి అసెంబ్లీలో నిర్వహించిన ప్రివిలేజ్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు హాజరై, కమిటీలో రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ గారు, మరియు అదితి విజయలక్ష్మి గజపతిరాజు గారు, మామిడి గోవిందరావు గారు పాల్గొన్నారు.



# ఈనెల 17నుంచి విద్యార్థులకు పినాక ఉచిత శిక్షణ తరగతులు




మన గళం,కర్నూలు సిటి : పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు హైదరాబాద్ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ బి.యాదగిరి, అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మి హైస్కూల్ లో ఈ నెల 17నుంచి మొదలయ్యే స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పినాక కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ కోరారు. కర్నూలు నగరంలోని స్థానిక సీక్యాంపులో గల టీజీవి కళాక్షేత్రంలో పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కర్నూలు నగరంలో పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ కోర్సును ఈ సంవత్సరం కర్నూలు నగరంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద ఎన్,ఆర్ పేటలో గల శ్రీలక్ష్మి హైస్కూల్ లో నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఉచితంగా కోర్సుతో పాటు ఉచితంగా కోర్స్ మెటీరియల్, మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేసామని అడ్మీషన్ల కోసం కోర్స్ డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ సెల్:9177764147,9640969891 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ,మదాసి/మదారి కురువ సంఘాల నాయకులు కె.రామకృష్ణ,ఈశ్వరయ్య,కె.సి నాగన్న, డాక్టర్ మద్దిలేటి,పాల సుంకన్న,ఎల్లప్ప, మహేంద్ర,కురువలాలు,కల్లూరు శివ,కురువ రమణ,శివనారాయణ,పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్‌లో 6వేల మందికి ఎసరు

మన గళం, : ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వేలాది మంది ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా తమ సిబ్బందిలో మూడు శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో దాదాపు 6,000 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. 2023లో 10,000 మందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కానుంది. మైక్రోసాఫ్ట్‌లో 2024 జూన్ నాటికి 2.28 లక్షల మంది సిబ్బంది పని చేస్తోన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కూడా పనితీరు ఆధారంగా పలువురు ఉద్యోగులను సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూనే ఉంటామని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడనుందని తెలుస్తోంది.

శుక్రవారం 16 - 05 - 2025

మా కలం.. మీ గళం.. మన గళం దిన పత్రిక

# సంపాదకీయం

ఆవిష్కరణల కాంతిలో
విశ్వమానవ ప్రగతి

తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను %-% శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది.

కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి-ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి.

ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

# అప్రజాస్వామికంగా జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

- ప్రజాసంఘాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి.
- అభిప్రాయాన్ని తెలుసుకోకుండా దాడులు చేస్తున్నా.. ప్రేక్షకపాత్ర వహించిన ఆర్డీఓ, డియస్పి లను సస్పెండ్ చేయాలి
- ప్రజా సంఘాల నేతల డిమాండ్

మన గళం,కర్నూలు రూరల్ : పరిశ్రమ విస్తరణ పేరుతో ఇథియం రసాయనం తయారు చేయడానికి అనుమతి కొరకు 14 మే, 2025 తేదిన జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో పర్యావరణ ప్రభావిత నివేదికను, అందులో ఉన్న లోపాలను ఎత్తి చూపాలనుకున్న యువజన, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులను కొందరు గుండాలు ఏరి మరి దాడి చేసి అక్కడినుండి గెంటివేస్తుంటే, రెవెన్యూ, పిసిబి, పోలీసుయంత్రాంగం కళ్ళప్పగించి చూస్తూ, నోళ్లు వెల్లబెట్టి చూడడాన్ని ప్రజాస్వామిక సంఘాల ఐక్య వేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై నగేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యూజీ శ్రీనివాసులు, ఎస్ యు సి ఐ నాయకులు నాగన్న, ఏ ఐ కె యస్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, ఎవరు పౌర హక్కుల సంఘం నాయకులు అల్లా బకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, పిఓపి నాయకులు మోహన్, కాంగ్రెస్ నాయకులు లాజర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను 4,000 మంది గుండాలను పోగుచేసి వారిని ముందస్తుగానే రెప్పగొట్టి రసాయనం యొక్క విష ప్రభావాన్ని ఎవరు చెప్పకుండా, కనీసం రాసిన అభిప్రాయాన్ని నోట్ చేయకుండా నిర్భంధంగా దాడి చేసి మరి గెంటి వేయించారన్నారు. రాష్ట్ర చరిత్రలో పోలీసులు గుండాల చేతిలో మనుషులుగా మారి వ్యవహరించారన్నారు.. విష రసాయనాల ప్రభావానికి సంబంధించి శాస్త్రవేత్తల బృందం చే విచారణ చేయించి ప్రజలకు అనుమానాలను నివృత్తి చేయించాలన్నారు. ప్రేక్షక పాత్ర వహించిన అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ప్రజల ప్రాణాలను పర్యావరణాన్ని రక్షించుకోవడం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ధర్నా కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు మనోహర్ మాణిక్యం, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డేవిడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు నాయకులు నరసింహులు, సాయిబాబా, రామాంజనేయులు, సుధాకరప్ప, జీవివి నాయకులు రమణారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురుశేఖర్, నాయకులు శేషాద్రి, శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా, ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, డివైఎఫ్ఐ నాయకులు అంజి, ప్రకాష్, హరి కిషన్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, పెద్దబాబు, యేసురాజు, రాజ్ కుమార్, కృష్ణ, సుధాకర్, లక్ష్మన్న తోపాటు మరో వందమంది పాల్గొన్నారు.

# నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

- నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు
- జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : నవోదయం 2.0 ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలన కోసం ముఖ్యంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా నాటు సారా దుష్ప్రభావాలను వివరిస్తూ, కళాజాతాల కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 గ్రామాలు ఏ కేటగిరీ, 19 గ్రామాలు బి కేటగిరీ, 91 గ్రామాలు సి కేటగిరీలుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిని నిర్మూలించడానికి విఎఓ, విఆర్ఓ, సచివాలయ సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేశామని, సంబంధిత వ్యక్తుల సహకారంతో తనిఖీలు నిర్వహించి నాటు సారా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సి కేటగిరీలో ఉన్న 91 గ్రామాల్లో 27 గ్రామాలను, బి కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 6 గ్రామాలను, ఏ కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 2 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ద్వారా బైండ్ ఓవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,474 లీటర్ల నాటు సారా సీజ్ చేయడంతో పాటు, 45,963 లీటర్ల ఫెర్మెంటెడ్ (పుల్లటి) బెల్లం, 1250 కేజీల బెల్లాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ వారి తరపున ఇప్పటి వరకు 198 కేసులు, పోలీసు సహకారంతో 47 కేసులను కూడా నమోదు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సారా వ్యసనాల నుండి మాన్పించేందుకు డిఆర్డిఏ, డ్వామా, మెప్మా సిబ్బంది అందరూ ఇంటింటి సర్వే ప్రక్రియను చేపట్టడంతో పాటు వారికి జీవన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విక్రయ దారుల దగ్గర ఉండాల్సిన బెల్లం నిల్వల కంటే అధికంగా ఉంటే అందుకు తగ్గ లైసెన్సులు ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవాలని ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అటవీ ప్రాంతాలలో కూడా నాటు సారా తయారీ నియంత్రణకు ఫారెస్ట్, ఎక్సైజ్ సిబ్బంది సహకారంతో కూడా తనిఖీలు చేయాలన్నారు. నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసినట్లు డిఆర్ఓ తెలిపారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ సారా వంటి నష్టదాయక పదార్థాలపై నిర్దాక్షిణ్యంగా పోరాటం జరగాలని, దీని నిర్మూలనకు ప్రభుత్వ నిష్టతో ప్రారంభించిన "నవోదయ 2.0" కార్యక్రమాన్ని గ్రామ స్థాయికి విస్తరించాలని సూచించారు. మత్తుకు బానిసలైన బాధితుల పునరావాసానికి అవసరమైన మానసిక, వైద్య, మరియు సామాజిక సహాయాలను సమకూర్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, మద్యం నియంత్రణ శాఖ, గ్రామ సచివాలయాలు మరియు స్థానిక స్వయంసేవక సంఘాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు సారా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా బాధితుల గుర్తింపు మరియు కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను అరికట్టాలన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (15.05.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థాన సేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య. రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహ సరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# పారిశుద్ధ్య కార్యక్రమం

మనగళం శ్రీశైలం : స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా ఈరోజు (15.05.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య






కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (14.05,2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (14.05.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (14.05.2025) శ్రీ డి. తిరుపతి మరియు వారి బృందం, కడప వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషిక వాహన, ఓం నమ:శివాయ, అయిగిరినందిని, భోశంభో... శివశంభో, తదితర గీతాలకు భావన, భాగ్యశ్రీ, లహరి, పూజిత, నరేంద్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. %ాావ% నిత్యకళారాధన కార్యక్రమాలు









మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## రాగిజావ రోజూ తాగుతున్నారా..?



మనగళం ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు.

# మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



మనగళం మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి.

# వేయించిన జీడిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మనగళం జీడిపప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే కొంతమంది రుచికోసం ఈ జీడిపప్పును వేయించుకుని తింటుంటారు. దీంతో రుచి పెరుగుతుంది. అయితే, వేయించిన జీడిపప్పు మంచిదా..? లేదంటే..పచ్చి జీడిపప్పు మంచిదా అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఇలా వేయించిన జీడిపప్పుతోనూ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జీడిపప్పులు ఎంతో రుచికరంగా ఉంటాయి.ఇవి ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పులో మోనోఅన్‌శాచురేటెడ్ పుష్కలంగా లభిస్తుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. జీడిపప్పులో మెగ్నీషియం ఎముకలు, దంతాలకు అవసరం. జీడిపప్పులో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. కళ్ళను రక్షించడంలో జీడిపప్పు ఎంతో మేలు చేస్తుంది. జీడిపప్పులోని జింక్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. జీడిపప్పులోని మెగ్నీషియం, విటమిన్ బి6 ఇతర పోషకాలు జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుతాయి. వేయించిన జీడిపప్పులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. జీడిపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ చర్మ సమస్యలు రాకుండా చూసుకుంటాయి. దీంతో స్కిన్ బాగుంటుంది. జీడిపప్పు తినడం వల్ల మెగ్నీషియం బాగా అందుతుంది. ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలకు సంబంధించిన సమస్యలు రావు. జీడిపప్పులో జింక్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడానికి సహాయపడుతుంది. జీడిపప్పు తింటే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. వేయించిన జీడిపప్పులో కేలరీలు తక్కువగా ఉంటాయి. వాటితో పాటుగా ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ ఉంటాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి వేయదు. బరువు అదుపులో ఉంటుంది. జీడిపప్పులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ గింజలు తినడం వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల సమస్యలకు దూరంగా ఉండొచ్చు. వేయించిన జీడిపప్పు తినడం వల్ల కంటి సమస్యలు ఉండవు. కంటిచూపు మెరుగుపడుతుంది. కంటి సమస్యలకు దూరంగా ఉండడానికి అవుతుంది. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హృదయ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతాయి.

# సంతోషంగా ఉండడానికి ఇవి తినాల్సిందే..?



మనగళం రోజూ సంతోషంగా ఉండాలంటే మన ఆహారపు అలవాట్లు చాలా కీలకం. మనం తీసుకునే ఆహారం నేరుగా మెదడుపై ప్రభావం చూపుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం మనసుని ప్రశాంతంగా ఉంచుతుంది. ట్రిప్టోఫాన్, ఒమేగా 3, విటమిన్ %దీ%6, ప్రొబయోటిక్స్ వంటి పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. రోజూ సంతోషంగా ఉండాలంటే కేవలం ఆలోచనలే కాదు.. ఆహారం కూడా కీలకం. మనం తినే ఆహారం మన మెదడుపై ప్రభావం చూపిస్తుంది. శరీరాన్ని పోషించడమే కాకుండా మనసుకూ ఆరోగ్యం అందించే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సాల్మన్, ట్యూనా, మాకెరెల్ వంటి చేపల్లో పుష్కలంగా ఉండే ఒమేగా 3 ఫ్యాట్లు మెదడులో హార్మోన్ల సమతుల్యతను కాపాడతాయి. ఇవి చురుకుదనం పెంచడంలో తోడ్పడతాయి. ప్రతివారం రెండు లేదా మూడు సార్లు తినడం వల్ల మనస్సు ప్రశాంతంగా మారుతుంది. గుమ్మడి గింజల్లో సహజంగా ఉండే ట్రిప్టోఫాన్ అనే పదార్థం మెదడులో హ్యాపీ హార్మోన్ ఉత్పత్తిని వేగవంతం చేస్తుంది. రోజూ ఒక చిన్న మోతాదులో తీసుకుంటే ఉల్లాస భావన మెరుగవుతుంది.విటమిన్ డి అధికంగా ఉండే గుడ్లు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయం ఒక గుడ్డు తినడం శరీరానికి శక్తిని అందిస్తే.. మెదడుకు ప్రశాంతతను కలిగిస్తుంది. గుడ్లలో ఉండే పోషకాల వల్ల ఉల్లాస భావన మెరుగవుతుంది.యోగర్ట్, కెఫిర్, కిమ్చీ వంటివి జీర్ణవ్యవస్థకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ శరీరంలో సంతోష హార్మోన్ స్థాయిని పెంచుతాయి. జీర్ణ వ్యవస్థ బాగుంటే మనసూ తేలికగా ఉంటుంది.అరటి పండులో ఉండే విటమిన్ దీ6 మెదడులో సెరటోనిన్ విడుదలకు తోడ్పడుతుంది. ఇది తిన్న వెంటనే ఆనందానుభూతి కలుగుతుంది. అలసట, మానసిక ఒత్తిడి తగ్గిపోతాయి.వాల్‌నట్స్ లో శరీరానికి ఉపయోగకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును సమతుల్యం చేసి మానసిక ఆందోళన తగ్గించడంలో తోడ్పడతాయి. రోజు 30 గ్రాములు తీసుకుంటే చాలు. కాఫీలో ఉండే కెఫైన్ మెదడులో డోపమైన్ స్థాయిని పెంచి మానసిక ఉత్సాహాన్ని పెంచుతుంది. ఒక్క కప్పు కాఫీ తాగితే మనసు చురుకుగా మారడమే కాకుండా.. ఊహాశక్తి కూడా తక్కువకాలంలో మెరుగవుతుంది.స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్బెర్రీ వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి సెల్ డ్యామేజ్ తగ్గించడంతో పాటు మెదడుకు సానుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. బెర్రీలు తినడం ద్వారా ఆందోళన తగ్గుతుంది. ఓట్స్ లో ఉండే కార్బోహైడ్రేట్లు నెమ్మదిగా సెరటోనిన్‌ను విడుదల చేస్తాయి. ఉదయం ఓట్స్ తినడం వల్ల ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉండి.. రిలాక్స్ ఫీలింగ్ కలుగుతుంది. ఇది శాంతియుత మూడ్‌ను ఏర్పరుస్తుంది. ప్రతి రోజు ఆహారంలో వీటిని చేర్చడం వల్ల శరీరానికి అవసరమైన శక్తితో పాటు మెదడుకు కావాల్సిన మానసిక శాంతి అందుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా ఆనందంగా జీవించవచ్చు.

# ప్రి క్వార్టర్స్‌కు ఆకర్షీ, ఉన్నతి




మనగళం  థాయిలాండ్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి ఆకర్షీ కశ్యప్, ఉన్నతి హుడా ప్రవేశించారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో ఆకర్షీ కశ్యప్ మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో 21-16, 20-22, 22-20తో ఎగ్జిన్ సుగియామా(జపాన్)పై విజయం సాధించింది. 17ఏళ్ల ఆకర్షీ తొలి గేమ్‌ను సునాయాసంగా చేజక్కించుకున్నా.. రెండో గేమ్‌ను ముగించడానికి చెమటోడ్చాల్సి వచ్చింది. ఇక ఉన్నతి హుడా 21-14, 18-21, 23-21తో నితిత్‌కరారు(ఇండోనేషియా)పై చెమటోడ్చి నెగ్గింది. మరో పోటీలో సంతోష్ రామ్‌రాజ్ 19-21, 7-21తో 8వ ర్యాంక్ క్రీడాకారిణి, సింగపూర్‌కు చెందిన యో-జి-మిన్ చేతిలో ఓటమిపాలైంది. ఇక మాల్విక బన్సోద్ 21-12, 13-21, 21-17తో సింగపూర్‌కు చెందిన నిషిహాన్‌పై పోరాడి గెలుపొందగా.. అనుపమ ఉపాధ్యాయ 11-21, 9-21తో 7వ ర్యాంకర్ థాయిలాండ్ కు చెందిన ఇంటనాన్ చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. ప్రధాన టోర్నీకి అర్హత సాదించిన తరుణ్ మన్నేపల్లి, స్టార్ షట్లర్లు లక్ష్యసేన్, ప్రియాన్షు రాజ్‌వత్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.




# విరాట్ స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకోండి:



మనగళం  కింగ్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించింది అభిమానులందరికీ షాక్ ఇచ్చాడు. ప్రతిష్టాత్మక ఇంగ్లండ్ పర్యటనకు ముందు కోహ్లీతో పాటు రోహిత్ కూడా రిటైర్ అవ్వడం జట్టుకు గట్టి దెబ్బే అని చెప్పుకోవాలి. అయితే విరాట్ రిటైర్ అవ్వడంతో అతని స్థానంలో జట్టులోకి ఎవరకు వస్తారనే చర్చ జరుగుతోంది. ఓపెనర్లుగా శుభ్‌మాన్ గిల్, యశస్వీ జైస్వాల్‌లు బరిలోకి దిగుతారనేది స్పష్టమవుతోంది. కానీ, సమస్యల్లా కోహ్లీ బ్యాటింగ్ చేసే నాలుగో స్థానానిదే. ఈ ప్లేస్ ఎవరిని తీసుకుంటారా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే టీం ఇండియా లెజండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే ఈ సమస్యకు ఓ పరిష్కారాన్ని సూచించారు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టి ప్రస్తుతం ఐపిఎల్ ఆడుతున్న కరుణ్ నైర్‌ని జట్టులోకి తీసుకొని అతన్ని నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి పంపించాలని కుంబ్లే అన్నారు. దేశవాళీ క్రికెట్‌లో అతను పరుగుల వరద పారించాడని.. పైగా అతను కౌంటీ క్రికెట్‌లో కూడా ఆడాడని.. తద్వారా ఇంగ్లండ్ పరిస్థితులు అతనికి తెలుసని పేర్కొన్నారు. అతని వయస్సు 30 దాటిన ఇంకా యంగ్‌గానే ఉన్నాడని తెలిపారు. అతనికి అవకాశం లభిస్తే యువ ఆటగాళ్లకు ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడాలనే ఆసక్తి పెరుగుతోందని కుంబ్లే స్పష్టం చేశారు.

# మూడో ర్యాంక్‌లో హర్మన్‌ప్రీత్ సేన



మనగళం  అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో హర్మన్‌ప్రీత్ సేన సత్తా చాటింది. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత్ 8రేటింగ్ పాయింట్లు జమ చేసుకొని 2వ ర్యాంక్‌లో ఉన్న ఇంగ్లండ్‌కు చేరువైంది. శ్రీలంక వేదికగా జరిగిన ముక్కోణపు సిరీస్ టైటిల్‌ను చేజిక్కించుకున్న హర్మన్‌ప్రీత్ సేన ఖాతాలో ఎనిమిది రేటింగ్ పాయింట్లు జమ అయ్యాయి. తాజా ర్యాంకింగ్స్‌లో భారత్(121 రేటింగ్ పాయింట్లు) 3వ స్థానంలో నిలువగా.. ఇంగ్లండ్(127) 2వ స్థానంలో ఉంది. ఇక ఆస్ట్రేలియా మహిళల జట్టు 167 రేటింగ్ పాయింట్లతో మిగతా జట్లకు అందనంత దూరంలో టాప్‌లో కొనసాగుతోంది. ఇక న్యూజిలాండ్(96), దక్షిణాఫ్రికా(90) టాప్-5లో నిలువగా.. శ్రీలంక(82), వెస్టిండీస్(72), బంగ్లాదేశ్(79), పాకిస్తాన్(78) టాప్-10లో చోటు దక్కించుకున్నాయి.

# నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం



మనగళం  ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, భారత దిగ్గజ అథ్లెట్ నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం లభించింది. టెరిటోరియల్ ఆర్మీలో నీరజ్‌కు లెఫ్టినెంట్ కర్నల్ గౌరవ హెూదాను ప్రదానం చేశారు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఇది ఈ ఏడాది ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వస్తుందని ఆ ప్రకటలో వెల్లడించింది. గతంలో నీరజ్ చోప్రా భారత సైన్యంలో సుబేదార్‌గా వ్యవహరిచారు. తాజాగా ఆయనకు ప్రతిష్మాత్మకమైన లెఫ్టినెంట్ కర్నల్ హెూదా లభించింది. టోక్యో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో ఒలింపిక్స్ అథ్లెటిక్స్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం సాధించిన తొలి భారత క్రీడాకారుడిగా అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అంతేగాక పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో కూడా నీరజ్ పతకం సాధించారు. ఈ క్రీడల్లో ఆయన రజతం గెలిచారు. కాగా, నీరజ్‌కు పలు ప్రతిష్మాత్మకమైన పురస్కారాలు లభించాయి. కేంద్ర ప్రభుత్వం నీరజ్‌కు పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. అంతేగాక భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యా న్‌చంద్ ఖేల్రత్న పురస్కారాన్ని కూడా నీరజ్ అందుకున్నారు. అంతేగాక 2022లో పద్మశ్రీ అవార్డు కూడా నీరజ్‌ను వరించింది. కాగా, భారత క్రీడారంగానికి చెందిన ఎంఎస్ ధోనీ, కపిల్ దేవ్, అభినవ్ బింద్రా తదితరులు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ హెూదాను దక్కించుకున్నారు. తాజాగా వీరి సరసన నీరజ్ చోప్రా చేరారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310